keratam.in www.digital.keratam.in

కెరటం

ఆదివారం, 16 ఏప్రిల్ 2023 పేజీలు 08

# అభాగ్యులకు వసంతక్క అండ

- న్యాయం కోరుతూ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీలో ఫిర్యాదు
- ఆదివాసి మహిళలపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయి
- నేటికీ వెలుగులోకి రాని ఘటనలు ఎన్నో..
- త్వరగా న్యాయం చేకూర్చి వారికి ఆర్థికంగా తోడ్పాటు అందివ్వాలి
- లక్ష్మీదేవపల్లి జడ్పీటిసి వసంతక్క



**శామ్, ఏప్రిల్15(కెరటం ప్రతినిధి)**

అభాగ్యులకు అండగా నిలిచారు లక్ష్మీదేవపల్లి జడ్పీటిసి వసంతక్క. గత సంవత్సరం 2022లో లక్ష్మీదేవిపల్లి మండలం పరిధిలోని జరిగిన అమానవీయ ఘటనకు గురైన బాధితురాలి తరపున ఆమె కుటుంబసభ్యులతో కలిసి వారికి మనోధైర్యం నింపి న్యాయం కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార జిల్లా కార్యదర్శికి శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వసంతక్క మాట్లాడుతూ ఆదివాసి మహిళలపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, అమాయక ఆదివాసి గిరిజనులపై, అత్యాచారాలు, లైంగిక దాడులు జరుగుతున్నాయని, నేటికీ వెలుగులోకి రాని ఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. వచ్చిన వాటిని కొందరు దళారులు న్యాయం జరగకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి గిరిజన మహిళ, దివ్యాంగురాలిపై జరిగిన ఘటన బాధాకరమని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దివ్యాంగురాలైన ఆదివాసి ఆడబిడ్డకు ప్రభుత్వ తరుపున న్యాయం జరగలేదని, అందుకే న్యాయ సేవా కేంద్రంలో దరఖాస్తు చేయడం జరిగిందని, ఇటువంటి బాధిత మహిళలకు న్యాయ సేవా కేంద్రాలు త్వరగా న్యాయం చేకూర్చి వారికి ఆర్థికంగా తోడ్పాటు అందివ్వాలని కోరారు. తన వెంట బాధిత మహిళ కుటుంబ సభ్యుల తోపాటు ప్రశాంత్ నగర్ ఎంపిటిసి ముఖ్యర శిరీష..అశోక్ నగర్ సర్పంచ్ ఈసం నరేష్ .తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధికి

# ప్రజాపోరు యాత్ర

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
- ఈ నెల 20న జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి
- సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై. శ్రీనివాసరెడ్డి
- వివిధ బస్తీలు.. వార్డుల్లో వాల్ పోస్టర్స్ విడుదల చేసి కరపత్రాలతో ప్రచారం

4

## ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని..

# ఏప్రిల్ 28న చలో కలెక్టరేట్

- ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్, జిల్లా కోశాధికారి జక్కుల రాంబాబు



**శామ్, ఏప్రిల్15(కెరటం ప్రతినిధి)**

ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని ఏప్రిల్ 28న చలో కలెక్టరేట్ పిలుపునిచ్చామని, ఈ కార్యక్రమాన్ని జయప్రం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్, జిల్లా కోశాధికారి జక్కుల రాంబాబు కోరారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం శనివారం వజ్జ పాపయ్య కుంట, చింత బాలయ్య కుంట ఉపాధి హామీ కూలీల పనిచేసే దగ్గరికి వెళ్లి కూలీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.




ఏఐకేఎంఎస్ టేకులపల్లి మండల కార్యదర్శి గుగులోత్ రామచందర్ అధ్యక్షతన ఉపాధి హామీ కూలీల మీటింగు జరిగింది. ఈ మీటింగునుద్దేశించి వారు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(చట్టం) 2005లో పార్లమెంటులో చేయబడింది. 272 రూపాయలు కూలీ ఉపాధి కూలీలకు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని, కానీ కొలతల పేరుతోటి మోకాలుకి బోడ గుండుకి ముడిపెట్టినట్లుగా కేంద్ర ప్రభుత్వ వైఖరి ఉందన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతుంటే సామాన్య ప్రజలు నడ్డి విరిసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పరిపాలనను కొనసాగిస్తున్నాయన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా జాతీయ గ్రామీణ ఉపాధి కూలీకి రోజు కూలి కొలతలతో సంబంధం లేకుండా 750 రూపాయలు చెల్లించాలని, పని ప్రదేశం దగ్గర మంచినీరు, గుడారాలు, మజ్జిగ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ప్రభుత్వం తరపున పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పనిచేసిన స్లిప్పులు నెలలు తరబడి ఇవ్వకుండా ప్రభుత్వం నాన్చివేత నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని, పనిచేసిన డబ్బులను నెలల తరబడి వారి అకౌంట్లో వేయకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. 100 రోజుల పనిని 200 రోజులకు పెంచాలని, పని దగ్గర వడదెబ్బకు ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు 50 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలని, ఫీల్డ్ అసిస్టెంట్,మెట్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారికి కనీస వేతన చట్టం ప్రకారం 29 వేల రూపాయల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో తగ్గించిన నిధులను పెంచాలని, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, జాబ్ కార్డు ఉన్న వాళ్లకు అందరికీ పనులు కల్పించాలని, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీల బాగగులను మరిచి,ఆదాని అంబానీ ఆస్తులను కాపాడటంలో జి హుజూర్ అని అంటూ, ఊడిగం చేస్తున్నాయని మండిపడ్డారు. సంబర్ అలవెన్స్‌లు, ఉపాధి కూలీల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని,చెప్పి ఈనెల ఏప్రిల్ 28వ, తారీఖున చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లావద్య రమేష్, దొండ లింగయ్య, దేగటి అంజయ్య, దేగటి యాలాద్రి, వేప శ్రీధర్, ఊకే సారయ్య, పద్మ, దారవత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



2

# ఆపదలో అండగా..

- పెద్దమనసు చాటుకున్న విప్ రేగా కాంతారావు
- రూ.2.50లక్షల విలువగల ఎల్వోసీ చెక్కు అందజేత
- సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం
- నిరుపేదల ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్
- ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలి
- పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

# సిపిఐ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు ఆక్రమణ

**శామ్, ఏప్రిల్15(కెరటం ప్రతినిధి)**

సిపిఐ ఆధ్వర్యంలోని ఇళ్ళు లేని నిరుపేదలు శనివారం ప్రభుత్వ స్థలాలను అక్రమించుకున్నారు పట్టణ కేంద్రంలోని వందలాదిమంది ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలు సర్వేనెంబర్ 1228 ఖమ్మం రోడ్డులో గల సుమారు 10 ఎకరాల భూమిని ఆక్రమించుకుని స్థలాలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు సయ్యద్ సలీం మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఇళ్ల స్థలాలు లేకుండా దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్న అనేకమంది పేద ప్రజలు ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడంతో ప్రత్యక్ష కార్యాచరణలో భాగంగా సిపిఐ పార్టీ మండల కమిటీ సహకారంతో ఇళ్లస్థలాలు ఆక్రమించుకోవడం జరిగిందన్నారు. ప్రతి పేదవానికి ఇంటి స్థలం వచ్చేవరకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని, ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇంటి స్థలం వచ్చేవరకు సిపిఐ ఆధ్వర్యంలో నిరంతర పోరాటం సాగిస్తుందన్నారు. ఎన్నికల సమయంలో వచ్చి ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారం చేజిక్కించుకున్న పాలకులు పేద ప్రజలను పట్టించుకోక పోవడం పట్ల ఆయన విమర్శలు గుప్పించారు. పట్టణంలోని అనేకమంది పేదలు కనీస నివాస



స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నా పట్టించుకున్న నాధుడే కరువయ్యారని ఆరోపించారు. వేలాది మంది నిరుపేదలు రోజువారి పొట్ట గడవడమే కష్టంగా ఉన్న ఈ తరుణంలో ఇంటి అద్దె చెల్లించుకోలేని దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని, సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా చేపట్టిన ప్రజా పోరు యాత్ర ముఖ్య ఉద్దేశమే ప్రజలను చైతన్యవంతులను చేసి ప్రజా సమస్యల పోరాటానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రత్యక్ష పరోక్ష పోరాటాల ద్వారానే సమ స్యలను పరిష్కరించుకోగలమని, కార్యకర్తలకు ఇల్లు లేని దురుపేదలకు సూచించారు. అందరూ కలిసికట్టుగా ఉండి స్థలాలను దక్కించుకోవడమే ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ సందర్భంగా ఇళ్ల స్థలాల పోరాట పోరు కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఖమ్మం రోడ్‌లోని పామాయిల్ ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న సుమారు ఆరు ఎకరాల ప్రభుత్వ భూమి ఎఫ్‌సిఐ గోడౌన్స్ ప్రక్కన ఉన్న నాలుగు ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని ఇళ్ల స్థలాలు వేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఇళ్ల స్థలాల కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ ఇచ్చే పిలుపులకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా నిరంతర పోరాటాలు చేస్తూ సయ్యద్ మియా జానీ నగర్లో ఇళ్ల స్థలాలు, పేరాయి గూడెం పంచాయతీలోని మోడల్ కాలనీలో సుమారు 400 మందికి ఏజీ కాలేజ్ ఎదురుగా ఆటోనగర్ వికలాంగుల కాలనీ లాంటి ఎన్నో మహత్తరమైన పోరాట కార్యక్రమాలు చేపట్టి ఇళ్ల స్థలాలు దక్కించుకున్న ఘన చరిత్ర సిపిఐకి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జి రామకృష్ణ, సహాయ కార్యదర్శి సయ్యద్ రఫీ, సంఘం కృష్ణమూర్తి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు తిర్నాతి సత్యనారాయణ, ఎండి మున్నా, సబ్జా, శ్రీను, గద్ద నాగరాజు, నాగేంద్రబాబు, చీపుల సత్యవతి, షేక్ దిల్షాద్, షేక్ రిజ్వానా, వందలాదిమంది ఇల్లు లేని నిరుపేదలు పాల్గొన్నారు.





# ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలు సిద్ధం

- పాల్వంచ సొసైటీ ద్వారా అన్ని ఏర్పాట్లు పూర్తి
- డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల

**శామ్, ఏప్రిల్15(కెరటం ప్రతినిధి)**

పాల్వంచ మండలంలోని రైతులు పండించిన వరి ధాన్యాన్ని సొసైటీ ద్వారా సేకరణకు 6 ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేశామని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాల్వంచలోని సొసైటీ కార్యాలయంలో ధాన్యం కొనుగోలుపై సొసైటీ పాలకవర్గం సభ్యులు, వ్యవసాయ శాఖాధికారులతో, కేంద్రాల ఇంచార్జిలతో, సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పాల్వంచ మండలంలోని ప్రభాతనగర్ (రెడ్డిగూడెం), కారెగట్టు, సోములగూడెం, సంగం, దంతెలబోర, పాల్వంచ పట్టణంలోని గుడిపాడు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. రైతులు ధాన్యాన్ని తమ కల్లాల వద్దనే ఎండబెట్టుకొని, తేమ 17 శాతం వచ్చిన తర్వాత వ్యవసాయ శాఖాధికారుల వద్ద నుండి టోకెన్ తీసుకున్న తర్వాతనే కేంద్రానికి తీసుకురావాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకుని వచ్చేటప్పుడు భూమికి సంబంధించిన పత్రములు, ఆధార్ కార్డు, బ్యాంకు పాసుబుక్, వ్యవసాయ శాఖాధికారులతో సర్టిఫై చేయించుకోవాలన్నారు. ధాన్యం 3 లక్షల పైకాని కంటే ఎక్కువ వచ్చే రైతులు ఏవో ద్వారా సర్టిఫై చేయించుకో వాలన్నారు. పాసుబుక్‌లోని రైతులు ధాన్యం 50 క్వింటాలు పైబడినవాటికి ఏవోతో సర్టిఫై చేయించుకోవాలన్నారు. రైతులు సొసైటీ ద్వారా ఏర్పాటైన కొనుగోలు కేంద్రం వద్దనే ధాన్యం కాటా వేయించాలని కొత్వాల అన్నారు. రైతులు నిబంధనలు పాటించి మొదటిరకం 'ఏ' గ్రేడ్ 2060 రూపాయలు, సాధారణ రకం 2040 రూపాయల ప్రభుత్వ మద్దతు ధర పొందవచ్చని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్ర మంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, వ్యవసాయ శాఖాధికారి పి.శంభో శంకర్, ఏఈవోలు ఏ.సత్యం, భాను, డైరెక్టర్లు బుడగం రామమోహన్ రావు, కనగాల నారాయణరావు, సామా జనార్దన్ రెడ్డి, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, మైనేని వెంకటేశ్వరావు, భూక్య కిషన్, సొసైటీ సీఈవో జి.లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి, సెంటర్ ఇంచార్జిలు సంపత్ రెడ్డి, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా..

## పెద్దమనసు చాటుకున్న విప్ రేగా కాంతారావు

- రూ.2.50లక్షల విలువగల ఎల్వోసీ చెక్కు అందజేత
- సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం
- నిరుపేదల ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్
- ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలి
- పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

**శామ్, ఏప్రిల్15(కెరటం ప్రతినిధి)**

అత్యవసర చికిత్స కోసం సాయం కావాలని వచ్చిన ఓ వ్యక్తికి అండగా నిలిచారు పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు. రూ.2.50లక్షల విలువగల ఎల్వోసీ చెక్కు అందజేసి పెద్దమనసు చాటుకున్నారు రేగా కాంతారావు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన కే.రామకృష్ణ అనారోగ్య కారణంగా అత్యవసర చికిత్స నిమిత్తం వైద్య ఖర్చులకోసం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్‌ఓసి ద్వారా మంజూరైన 2 లక్షల 50 వేల రూపాయల విలువగల చెక్కును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు వారి చేతుల మీదిగా హైదరాబాద్ అసెంబ్లీలోని తన ఛాంబర్ నందు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. నిరుపేదల ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పేదల సంక్షేమం



కోసం అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు పెట్టడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ మానస పుత్రిక అయినటువంటి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌తో పాటు రైతుబంధు, దళిత బంధువు అంటే అనేక సంక్షేమ పథకాలతో దేశంలోని నవ శకానికి నాంది పలికిన అపర భగీరథుడు సీఎం కేసీఆర్ అన్నారు. నిరుపేద కుటుంబాల వైద్య ఖర్చులు నిమిత్తం అప్పులు చేసి అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నగదు మంజూరు చేసి భరోసా కల్పిస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నది అన్నారు, పినపాక నియోజకవర్గంలో వేలాదిమంది పేద మధ్యతరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతన అందించడం జరుగుతున్నది అన్నారు.

# అండగా ఉంటా..



- రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..
- బీఆర్ఎస్ ప్రభుత్వానివి అన్నీ భూటకపు మాటలే..
- టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ
- పాల్వంచ మండలంలో జోరుగా హాత్ సే హాత్ జోడో యాత్ర
- ఎడవల్లికి సమస్యలు వివరించిన గ్రామస్తులు

## ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు నేనున్నా..



**శామ్, ఏప్రిల్15(కెరటం ప్రతినిధి)**

ఆపదలో అండగా ఉంటానని, ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు నేనున్నానని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, బీఆర్ఎస్ ప్రభుత్వానివి అన్నీ భూటకపు మాటలేనని టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా పాల్వంచ మండలం చంద్రాలగూడెం, రేగులగూడెం, మల్లారం, కొత్తూరు, నరసింహ సాగర్‌లో టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పర్యటించి అక్కడి ప్రజల కష్టాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ కెసిఆర్ మోసపూరిత మాటలను నమ్మి తెలంగాణ రాష్ట్రం వస్తే అందరూ బ్రతుకులు మారతాయని ఆశించిన ప్రజల ఆశలను కెసిఆర్ వమ్ము చేశాడని, ముఖ్యంగా పోడు వ్యసాయం చేసి జీవించే గిరిజనుల పోడు భూములకు లాక్కుని అన్యాయం చేశాడని, కెసిఆర్‌కు తగ్గట్టుగానే ఎమ్మెల్యేలు కూడా దోచుకుంటున్నారని, ముఖ్యంగా పై గ్రామాలలో అర్హులకు ఇండ్లు లేవని, ఉన్న కొద్ది భూమిలో వ్యవసాయం చేసుకుందాం అనుకుంటే నీటి సౌకర్యాలు లేవని, ఈ ప్రాంత గిరిజనుల చిరకాల స్వప్నంమైన పీచు వాగు నిర్మాణాన్ని స్థానిక ఎమ్మెల్యే గాలికి వదిలేశారని, ఎన్నికల సమయంలో తప్ప ఈ గ్రామాలు గుర్తుకు రావని, అమాయక గిరిజనుల జీవితాలతో ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చెలగాటం ఆడుతున్నారని, గిరిజనులు పోడుభూములకు పట్టాలిస్తామని చెప్పి అమాయక ఆదివాసి బిడ్డలను మోసం చేసిందని, పేదలకు డబుల్ బెడ్రూంలను ఇవ్వకుండా కంటితుడుపు చర్యగా అక్కడక్కడ 10, 20 నాసిరకం ఇళ్లను మాత్రమే ఇచ్చిందని, ధరణి పేరుతో రైతులను ధగా చేసిందని అన్నారు.దళిత బంధు పేరుతో దళితులను వంచించిందని, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే పీచు వాగు నిర్మాణానికి కృషి చేస్తానని,ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వమే ఇస్తుందని, పోడు భూములకు పట్టాలు ఇస్తామని అన్నారు. అక్కడి గిరిజన ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె తమ బ్రతుకులు బాగుపడతాయని గతంలో తాము కాంగ్రెస్ పార్టీ వ్యక్తిని గెలిపించామని, తమ స్వార్థం కోసం పార్టీ మారడం వల్ల తాము మోసోయామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం, గిరిజన గ్రామాలు బాగుపడతాయి అని గిరిజనులు అన్నరన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండం వెంకన్న గౌడ్, సీనియర్ నాయకులు పైడిపల్లి మనోహర్ రావు,బత్తుల వెంకటేశ్వరరావు,మండల ఓబీసీ అధ్యక్షుడు కట్టా సోమయ్య, గుండా శ్రీనివాస రావు, వజ్జా పద్మ,వజ్జా నరేష్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.








### డా.బి.అర్.అంబేద్కర్ జీవితం

## అన్ని వర్గాలకు స్ఫూర్తిదాయకం

**ఎంజేపసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు.జోగారావు**



**శామ్, ఏప్రిల్15(కెరటం ప్రతినిధి)**

డా.బి.అర్.అంబేద్కర్ జీవితం అన్ని వర్గాలకు స్ఫూర్తిదాయకమని ఎంజేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు అన్నారు. చుంచుపల్లి మండలం రామాంజనేయకాలనీలో డా.బి.అర్. అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడు తూ ప్రపంచ మేధావి, భారత దేశానికి దిక్సూచి, గొప్ప భారత రాజ్యాం గాన్ని అందించిన భారతరత్న డా.బి.అర్.అంబేద్కర్ జయంతి ఒక్క రోజు కాకుండా యడాది పొడవునా జయంతులు జరిపించి భావితరాలకు అంబేద్కర్ ఆలోచన విధానాన్ని బోధించాలని, అప్పుడే ఆ మహనీయునికి మనం ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. భారత దేశంలో అన్ని వర్గాలకు, మతాలకు, లింగ, వర్ణ, పేద,ధనిక తేడా లేకుండా సమాన హక్కులు కల్పించిన డా.బి.అర్.అంబేద్కర్ జయంతి ప్రతి రోజు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడ. హరి నాయక్, ఉజ్జీవ్ రావు, శ్రీనివాస్, వర్మ, సురేష్, రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజాపోరు యాత్ర

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
- సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై. శ్రీనివాసరెడ్డి
- వివిధ బస్తీలు.. వార్డుల్లో వాల్ పోస్టర్స్ విడుదల చేసి కరపత్రాలతో ప్రచారం




**శామ్, ఏప్రిల్15(కెరటం ప్రతినిధి)**

దేశ సమగ్రత సమైక్యత కోసం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర అభివృద్ధిని కోరుతూ... సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సాగుతున్న ప్రజాపోరు యాత్రను జయప్రదం చేయాలని సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై. శ్రీనివాసరెడ్డి సిపిఐ శ్రేణులకు ,ప్రజా సంఘాలకు పిలుపునిచ్చారు. ప్రజా పోరు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ కొత్తగూడెం మున్సిపాలిటీలో కూలీ లైన్‌తో పాటుగా వివిధ బస్తీలు.. వార్డుల్లో జరిగిన గ్రూప్ సమావేశాలలో శ్రీనివాస్ రెడ్డి పాల్గొని వాల్ పోస్టర్స్ విడుదల చేసి కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ,రాజ్యాంగంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, పేద ప్రజలకు కల్పించిన హక్కులను అమలు చేయాలని, అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఆసరా పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు, పట్టాలు, ఇండ్ల నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు, ప్రతి రోజు మంచినీళ్లు, డ్వాక్రా గ్రూపు మహిళలకు వడ్డీ లేని పది లక్షల రూపాయల రుణాలు పోడు భూము లకు పట్టాలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, దళిత బంధు తో పాటు రైతుల సంక్షేమం గిట్టుబాటు ధరలు.. పేదలందరికీ 10 లక్షలు పేదల బందు ఇవ్వాలని, నూతన పరిశ్రమలు, కొత్తగూడెం కేంద్రంగా ఐటి హబ్, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం, వంట గ్యాసు పెట్రోలు డీజిల్‌అధిక ధరలు తగ్గించాలని... తదితర సబ్బంధ వర్గాల సంక్షేమం కోసం సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఈనెల 14 నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా సిపిఐ ప్రజా పోరు యాత్రలు సాగుతున్నాయని ఈ యాత్ర ఈనెల 20న కొత్తగూడెం గౌతమ్ పూర్ చేరుకొని రామవరం మీదుగా కొత్తగూడెం రైల్వే స్టేషన్ వరకు భారీ బైక్ ర్యాలీ, బహిరంగ సభ జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కొత్తగూడెం పట్టణ సిపిఐ శ్రేణులకు ఆ పార్టీ పట్టణ కార్యదర్శి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై. శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గడ్డం రాజయ్య, మోతుకూరి శంకర్ ,గడ్డం ప్రభాకర్, చిలుక కృష్ణ, మరాటి మోహన్, మామిడిపల్లి రఘు ,బోయిన సత్యనారాయణ, మహంకాళి నారా యణ, కుంట రవీందర్ ,రమేష్ బాబు ,రాములు, అంజయ్య,బొల్లం చంద్రమౌళి ,గూడెపు కృష్ణ, ఎలగందుల రామకృష్ణ ,నజీర్, గౌస్, ఐలయ్య, హరినాథ్, కుప్పల శ్రీకాంత్, కే .కృష్ణ, రమేష్, మోహన్ రావు,మహిళా సమాఖ్య నాయకురాలు దాసరి జ్యోతి, పొట్లకాయల నాగమణి ,మిట్టపల్లి కల్పన, గూడెం నాగమణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చీమలపాడు ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- ఎంపీ,ఎమ్మెల్యే పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి
- విలేకరుల సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**శామ్, ఏప్రిల్15(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలో తమదే అధికారం ఉందని బీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన నూతన బీఎస్పీ నియోజకవర్గ కార్యాల యాన్ని జిల్లా అధ్యక్షులు ఇర్పా రవికుమార్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం కామేష్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలోని చీమలపాడులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కారణంగా నలుగురు మృతి చెందడం బాధాకరమన్నారు. అండబలం,ఆర్థిక, అధికార బలం ఉన్నాయని బిఆర్ఎస్ ప్రభుత్వం విర్ర వీగుతుందని ఆరోపించారు. మరికొద్ది నెలలోనే తెలం గాణలో అధికార మార్పిడి కచ్చితంగా జరిగి తీరుతుం దని జోష్యం చెప్పారు. ఘటనలో క్షతగాత్రులకు 50 లక్షల ఆర్థిక సహాయంతో పాటు పూర్తి వైద్య ఖర్చులు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని, మృతిచెందిన కుటుం బాలకు కోటి రూపాయల పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఘటనకు తొలి ముద్దాయి టీఆర్ఎస్ ప్రభుత్వమని తొమ్మిదేళ్ల పాలనలో పేదలకు న్యాయం చేయలేక,తిరిగి వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే దురుద్దేశ్యంతో దావతులు సమ్మేళ నాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని, అమా యక ప్రజలు, పేదలంతా ఆత్మీయ సమ్మేళనాలకు దూరంగా ఉండాలని,అధికార పార్టీ బెదిరింపులు, బుజ్జగింపులకు లొంగి ప్రాణాలమీదికి తెచ్చుకోవద్ద న్నారు. స్థానిక ఎంపి, ఎమ్మెల్యేపై హత్యానేరం కింద క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేయాలి.రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆత్మీయ సమ్మేళనాలు రద్దు చేయాలని, విచ్చలవిడి మద్యం పంపిణీ,అనుమతి లేని బాణ సంచాల ప్రయోగాన్ని అరికట్టాలని డిమాండ్ చేయాలి. ఆత్మీయ సమ్మేళనాలకు ఖర్చు చేసే డబ్బంతా ఎక్కడిదో, హైకోర్టు జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఇర్పా రవికుమార్, బాధవత్,ప్రతాప్, రాయల శ్రీని వాస్, తాచడి సత్యనా రాయణ, లేతకుల కాంతారావు, చిప్పలపల్లి శ్రీనివా సరావు, జ్యాన సుందరం తదితరులు పాల్గొన్నారు.




# గిరిజన కుటుంబాల్లో వెలుగులు..

**హ్యాపీ టూ హెల్ప్ యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోలార్ టార్చ్‌లైట్స్ పంపిణీ**

**శామ్, ఏప్రిల్15(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి మండలం తోకాబంధాల పంచాయతీ పరిధిలోని గంద్రబంధ అనే గిరినజన గ్రామంలో నివసిస్తున్న కుటుంబాలకు మిషన్ ఫర్ ట్రైబ్స్ అనే కార్యక్రమంలో భాగంగా సోలార్ టార్చ్ లైట్స్, దుస్తులు, స్నాక్స్ అందించడం జరిగింది. గత 25 సంవత్సరాలుగా ఆ ప్రాంతంలో నివసిస్తున్న కొన్ని కుటుంబాలకు విద్యుత్ లేక చీకటిలో ఆ కుటుంబాలు ఇబ్బందులు పడ్తున్నారు అని ఫౌండేషన్ సభ్యులు తెలుసుకొని దాతల సహాయంతో ఆ గ్రామ ప్రజలకు సోలార్ టార్చ్ లైట్స్, దుస్తులు, స్నాక్స్ అందించడం జరిగింది. భవిష్యత్తులో అనేక సహాయంసహకారాలు అందిస్తాం అని ఆ గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన రేవంత్‌కి, జాన్ ప్రణీత్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రేవంత్ ,భార్గవ,సుదీప్, వినయ్, లేంటిల్, రవితేజ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.






# సిపిఆర్‌పై అవగాహన

**శామ్, ఏప్రిల్15(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియా జిఎంకార్యాలయము నందు శనివారం జిఎం కార్యాలయ సిబ్బంధి కి కొత్తగూడెం ఏరియా ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.వి. కోటిరెడ్డి ఆధ్వర్యంలో రెస్క్యూ బృందం వారిచే సిపిఆర్ (కార్డియో పలిమానరీ రేశస్టేటింగ్) ఎలా చెస్తారో ప్రదర్శించారు. ఈ సంధర్భంగా ఏరియా ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.వి.కోటిరెడ్డి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో వయసుతో నిమిత్తం లేకుండా ఆకస్మిక గుండెపోటు వల్ల అనేకమంది మరణిస్తున్నట్లు నేపద్యంలో ఆకస్మిక గుండెపోటు వల్ల సంభవించే మరణాలను తగ్గించేందుకు కొత్తగూడెం ఏరియా జిఎం ఎన్.సుధాకర రావు ఆదేశాల మేరకు ప్రతి ఒక్క ఉద్యోగి సిపిఆర్‌పై అవగాహన కలిగిఉండాలనే ఉద్దేశంతో ఏరియాలోని అన్నీ గనులు, డిపార్ట్మెంట్లలో రెస్క్యూ బృందం వారిచే ఈ సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగముగా జిఎం కార్యాలయంలో సిపిఆర్ ఎలా చెస్తారో ప్రదర్శించారు అని తెలిపారు. అదే విధముగా సిపిఆర్ గురించి తెలుసుకున్న వీలైనంత ఎక్కువ మందికి శిక్షణ ఇవ్వాలని దీనిని సామాజిక బాధ్యతగా తీసుకున్నట్లయితే ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.వి.కోటిరెడ్డితో పాటు మైన్స్ రెస్క్యూ స్టేషన్ ఇంచార్జ్ బి.అనంతరామయ్య, ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు, ఎస్ఈ(ఈ అండ్ ఎం) పర్చేస్ బి.మాధవ్, సీనియర్ పిఓ ఎం.మురళి, రెస్క్యూ బృందం , ఇతర అధికారులు మరియు జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**శామ్, ఏప్రిల్15(కెరటం ప్రతినిధి)**

డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ గౌట్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల ప్రకారం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీ లలో ఆర్థిక అక్షరాస్యత క్యాంప్స్ జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అశ్వరావుపేట మండలం, బచ్చువారిగూడెం గ్రామపంచాయతీలో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్స్ ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా భద్రాద్రి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసు నుండే పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. అలా చేసిన పొదుపును సురక్షితంగా ఉండే పథకాలలో ఎలా భద్రపరచుకోవాలో వివరించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియంత్రిత సంస్థలలో మాత్రమే డిపాజిట్ చేయడం లేదా అప్పు తీసుకోవడం చేయాలన్నారు. ఆన్లైన్ మోసాలు పెరుగుతున్నాయని, బ్యాంక్ కస్టమర్స్ ఎవరూ తమ ఓటీపీ ఎటిఎం పిన్, పాస్వర్డ్ ఎవరికీ చెప్పకూడదని పిలుపునిచ్చారు. ఆన్లైన్‌లో తెలియని లింక్స్ క్లిక్ చేసి




మీ కష్టార్జితాన్ని సైబర్ మోసగాళ్ళ కు అర్పించవద్దని సూచించారు. ఏ బ్యాంక్ అధికారి కూడా తమ కస్టమర్స్ కి ఫోన్ చేసి ఓటీపీ ఎటిఎం పిన్, పాస్వర్డ్ చెప్పమని అడగరనీ, అలాంటి ఫోన్ కాల్స్ వస్తే స్పందించవద్దని వివరించారు. ఒక వేళ పొర పాటున ఏదైనా సైబర్ క్రైమ్ జరిగితే, వెంటనే 1930 నంబర్ కు కాల్ చేసి కంప్లైంట్ చేయవచ్చని వివరించారు. కేంద్ర ప్రభుత్వం కల్పస్తున్న ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి, సురక్ష యోజన స్కీమ్స్ ద్వారా అతి తక్కువ ఇన్సూరెన్స్ ప్రీమియంతో 2 లక్షల రూపాయల వరకు జీవిత భీమా, ప్రమాద బీమా పొందవచ్చనీ, సుకన్య సమృద్ధి స్కీమ్ ద్వారా ఆడపిల్లలకు ఆర్థిక భరోసా కలుగుతుందని వివరించారు. విద్యార్థులకు ఎడ్యుకేషన్ లోన్‌కి సంబంధించిన వివరాలు చెప్తూ, వారి సందేహాలు నివృత్తి చేశారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, ఇరుగు పొరుగు వారికి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో వైస్ ప్రిన్సిపల్ జి జయ, లెక్చరర్స్, కళాశాల సిబ్బంది సిఎఫ్ఎల్ దమ్మపేట కౌన్సిలర్స్ వి అంజిబాబు, డి.చంటి, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ మోటివేషనల్ స్పీకర్ రావుల ముత్తు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# నేత్ర సంరక్షణ ఆవిష్కరణలో వినూత్న స్టార్టప్ ఛాలెంజ్

**హైదరాబాద్, ఏప్రిల్15(కెరటం ప్రతినిధి)**

దేశంలోనే తొలిసారిగా, ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ (ఎల్వీపీఈఐ) నేత్ర సంరక్షణ రంగంలోని స్టార్టప్‌లను ప్రోత్సాహించడం కోసం ప్రారంభించిన ఇంక్యుబేటర్‌లకు సంబంధించి ప్రవేశపెట్టిన స్టార్టప్ ఛాలెంజ్ తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి, పరిశ్రమలు, వాణిజ్యం, మరియు సమాచార సాంకేతికత మంత్రి కె.టి.రామారావు విజేతల వివరాలను ప్రకటించడంతో ఘనంగా ముగిసింది. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కల్లాం అంజిరెడ్డి క్యాంపస్‌లో ఈరోజు మధ్యాహ్నం 2:30 నుండి 4:00 గంటల వరకు జరిగిన ముగింపు వేడుకలో విజేతలను ప్రకటించారు. ముగింపు వేడుక కార్యక్రమానికి



హాజరైన ఇతర ప్రముఖులైన అతిథులలో రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (ఆర్ఐసిహెచ్), డైరెక్టర్ జనరల్, అజిత్ రంగ్నేకర్ సైయంట్, వ్యవస్థాపకుడు, ఛైర్మన్, బివిఆర్ మోహన్ రెడ్డి మరియు టి-హబ్, సిఇఒ, శ్రీనివాస్ రావు మహంకాళి (ఎమ్ఎస్ఆర్) లు ఉన్నారు.

# ఎమ్ఇఐఎల్ ఫౌండేషన్‌కు శంకుస్థాపన

**హైదరాబాద్, ఏప్రిల్15(కెరటం ప్రతినిధి)**

పోలీసింగ్‌లో మహిళల ప్రాతినిధ్యాన్ని మరియు అనుభవాలను పెంపొందించే ప్రయత్నంలో, హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ శ్రీ సివి ఆనంద్ మహిళా పోలీసుల పిల్లల కోసం ప్రతిపాదిత క్రెచ్ కోసం భూమి పూజ చేసి, హెడ్ క్వార్టర్స్ వద్ద నగర పోలీసు అధికారులు, కొత్త భవనానికి శంకుస్థాపన చేశారు. రూ. 4.5 కోట్ల అంచనా వ్యయంతో శ్రీమతి పామిరెడ్డి రామ రెడ్డి, డైరెక్టర్ - ఎమ్ఈఐఎల్ ఫౌండేషన్ (మేఘా ఇంజనీరింగ్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్) వారి సిఎస్ ఆర్ ప్రాజెక్ట్ లో భాగంగా, సిఎఆర్ -- ఉదార నిధులతో నిర్మించనున్నారు.

అడిషనల్ కమీషనర్ ఆఫ్ పోలీస్, సిట్ అండ్ క్రైమ్స్, ఏ.ఆర్. శ్రీనివాస్ మాట్లాడుతూ, క్రచ్ భూమి పూజకు విచ్చేసిన కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ సి.వి. ఆనంద్ గారికి , ముందు ముందు దీని బాధ్యతలు తీసుకోలసిన జాయింట్ సి.పి.కి, ఇక్కడి నుండి బదిలీ అయినప్పటికీ కూడా దాదాపు రెండు నెలల నుండి దీని వెంట వుండి మెగా ఇంజనీరింగ్ యాజమాన్యం మంజనీ రెడ్డి, వారి భర్త ప్రేమ్, సంస్థకు చెందిన ఇతర సిబ్బందితో కలిసి దీని మీద కృషి



చేసి దీనిని ఒక వాస్తవం చేసిన డి.సి.పి. శిరీషకు మరియు దీనికి ముఖ్య దాతలు మెగా ఇంజనీరింగ్ లిమిటెడ్, డైరక్టర్, శ్రీమతి రమారెడ్డి గారికి మెగా ఇంజనీరింగ్ ఫౌండేషన్ అధినేత మంజలీ రెడ్డికి, అన్నీ విషయాలను సమన్వయం చేస్తున్న మురళీకి, ఈవెంట్ కొ-ఆర్డినేటర్ సాథియాకి ధన్యవాదములు. షీటీమ్స్, భరోసాకి ట్రెడ్ సిటీగా పనిచేస్తున్నప్పుడు రమా రెడ్డి, మంజనీ రెడ్డి గారు కార్యలయం సందర్శించడం జరిగింది. రాష్ట్రానికి, నగరానికి షీటీమ్స్ చేస్తున్న సేవల పట్ల వారు చాలా ప్రశంసించి, మీరు చేస్తున్న గొప్ప పనికి మా తరపున సిఎస్ ఆర్ క్రింద ఏదో ఒకటి కంట్రిబ్యూట్ చస్తామని చెప్పారు శిరీష క్రచ్ ఏర్పాటు గురించి తెలిపారు. అది ఈ రోజు సార్ధకం అయింది, శిరీష నాతో చర్చించిన వెంటనే, సిపి గారికి తెలియజేయడమైనది, సార్ వెంటనే ఒప్పుకోవడం జరిగింది. మన యువ మహిళా అధికారిణులు పిల్లల్ని ఎక్కడో వదిలేసి వస్తున్నారు అని సిపి తరచు సమావేశంలో చర్చించేవారు, ఈ రోజున ఈ కార్యక్రమం ఇంత పెద్ద ఎత్తున నిర్వహించిన మెగా ఇంజనీరింగ్ వారికి అదేవిధంగా ముఖ్య అతిథి సి.పి.కి ధన్యవాదములు తెలియజేస్తున్నాను.



## తాటిపల్లి విశ్వేశ్వర్‌రావుకు ప్రముఖుల నివాళి

### పేదమహిళలకు భోజనాలు ఏర్పాటు చేసి చీరల పంపిణీ

**శామ్, ఏప్రిల్15(కెరటం ప్రతినిధి)**

ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త, గణేష్ టెంపుల్ చైర్మన్ తాటిపల్లి శంకర్ బాబు ఆధ్వర్యంలో తాటిపల్లి విశ్వేశ్వర్‌రావు దశదిన సందర్భంగా సంతాపసభ నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ, జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల పాల్గొని నివాళులర్పించారు. వారికి వారి కుటుంబాణికి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. కొత్తగూడెంలోని పేదమహిళలకు భోజనాలు ఏర్పాటు చేసి చీరల పంపిణీ చైర్ పర్సన్ కాపుసీతాలక్ష్మి చేతుల మీదనుండి ఇప్పించడం జరిగింది. కొత్తగూడెంలోని ప్రముఖ వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.



## వివేకవర్ధిని హైస్కూల్‌లో ఇఫ్తార్ విందు

**శామ్, ఏప్రిల్15(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలో వివేకవర్ధిని హై స్కూల్‌లో అమ్మ మహేష్ ఆధ్వర్యంలో స్కూల్లో చదువుకునే పిల్లల పేరెంట్స్ అందరికీ శనివారం రాత్రి ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. నమాజ్ కు ఏర్పాటు చేశారు. నమాజ్ అనంతరం భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మండల మైనార్టీ అధ్యక్షులు పీఎస్ఆర్ ఎండి.గౌస్ భాయ్, ఎస్.డి. సజ్జు, ఎస్.డి.నదీమ్, ఎస్.డి.సలీం, ఎండి.ఉమర్ యస్ దాని ఫారూఖ్, అబ్దుల్ అజీజ్, మందర్, ఎండి..రాజ్, ఎండి. షరీఫ్, ఎండి.ఖలీల్ అహ్మద్, కలీం అహ్మద్, అబురార్, అన్వర్, అజీమ్, ఇర్ఫాన్, ఎస్ ప్రవీణ్, హరికృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## సభ విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు

### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**శామ్, ఏప్రిల్15(కెరటం ప్రతినిధి)**

సీఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క మంచిర్యాలలో చేపట్టిన సత్యాగ్రహ సభ విజయవంతం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా శనివారం మల్లు భట్టి విక్రమార్క నిర్వహించిన సమీక్షా సమావేశంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతు సభ విజయవంతం చేసేందుకు కృషి చేసిన నాయకులకు, సుదూర ప్రాంతాల నుండి వచ్చిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు పువ్వాళ్ళ. దుర్గాప్రసాద్, టిపిసిసి సభ్యులు రాయలనాగేశ్వరరావు, జావెద్,వడ్డే. నారాయణ,దుర్గాప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోతుకూరి. ధర్మారావు,వైరా నియోజకవర్గ నాయకులు బాలాజీ, నర్సింహా రెడ్డి, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.